# CONVERGENCE 2K16 – NEWS COVERAGE

## MANA TELANGANA 01-03-2016

### వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగాలి



జ్యోతి ప్రజ్వలన చేసి టెక్నికల్ ఫెస్ట్ కన్వన్షన్ 2కె16 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**మనతెలంగాణ/దుండిగల్ :** భావి ఇంజనీర్లు కాబోతున్న విద్యార్థులు వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు సాగాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ చైర్మన్, ఎలాక్ట్రానిక్స్ ఇంజినీర్ డాక్టర్ దీపక్ గార్గె అన్నారు. సోమవారం విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజుల పాటు టెక్నికల్ ఫెస్ట్ కన్వన్షన్ 2కె16 కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు జెఎన్‌టియూహెచ్ రెక్టార్ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి టెక్నికల్ ఫెస్ట్ కన్వన్షన్ 2కె16 కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ఆవిష్కరించారు. అనంతరం దీపక్ గార్గె మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు ఎదురైన అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు ముందుకు రావాలన్నారు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితిలో విద్యార్థులు తమ ఆలోచన విధానాలను సరైన రితీలో ఉపయోగించుకోవాలన్నారు. జెఎన్‌టియూహెచ్ రెక్టార్ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులు స్టార్ట్ అఫ్ సంస్థలు నెలకొల్పే దిశగా ఎదుగాలన్నారు. ఈ కార్యక్రమంలో విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి అధ్యక్షుడు డాక్టర్ డి.ఎన్.రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్మయి, సీఈఓ డాక్టర్ ఎస్.ఎస్.దశకా, డైరెక్టర్లు సుభానందరావు, డాక్టర్ ఎ.ఎస్.రావు, డాక్టర్ కొడే సంధ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నమూనాలను తిలకిస్తున్న డాక్టర్ దీపక్ గార్గె

మన హైదరాబాద్ Tue, 01 March 2016
epaper.manatelangana.news/c/8871339

## ANDHRA JYOTHI 01-03-2016



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ముఖ్య అతిథులు

### వీజేఐఈటీలో 2కే16 టెక్నికల్ ఫెస్ట్ ప్రారంభం

**దుండిగల్:** కుత్బుల్లాపూర్ మండలం బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజ్ఞాన్‌జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుపాటు జరగనున్న కన్వర్జెన్సీ 2కే16 టెక్నికల్ ఫెస్ట్ సోమవారం ప్రారంభమైంది. ఈ ఫెస్ట్‌ను ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్ ఇంజనీర్స్ ఛైర్మన్ డాక్టర్ దీపక్ గార్గ్, విశిష్ట అథితి జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ కిషన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవితంలో ఎన్నో అవరోధాలు ఎదురుకావచ్చని వాటిని అధిగమించి ఇంజనీర్లు ముందుకు సాగాలన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులు స్టార్టప్ సంస్థలు నెలకొల్పే దిశగా ఎదగాలన్నారు. ఈ ఫెస్ట్‌లో దాదాపు 132 పరికరాలను విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలో విజ్ఞాన్‌జ్యోతి ప్రెసిడెంట్ డీఎన్‌రావు, ప్రిన్సిపాల్ కిరణ్మయి, సీఈవో ఎస్ఎస్ దశాక, డైరెక్టర్లు పాల్గొనారు.